## అన్నారం గ్రామాభివృద్ధికి
# కృషి చేస్తా- కట్ట రాకేష్ రెడ్డి



హాలియా/అన్నారం డిసెంబర్ 22 (క్విక్ టుడే న్యూస్)

అన్నారం గ్రామ సర్పంచిగా కట్ట రాకేష్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసి మాట్లాడుతూ. గ్రామ అభివృద్ధి తమ ప్రథమ లక్ష్యమని, మౌలిక వసతుల కల్పనతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పల్లె ప్రగతిలో ప్రజలందరినీ భాగస్వాములను చేస్తూ, నా మీద నమ్మకంతో 236 ఓట్ల మెజార్టీతో గెలిపించినందుకు పాదాభివందనమని మాట్లాడారు. అన్నారంను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు కట్ట ఓం ప్రకాష్ రెడ్డి, గ్రామ పెద్దలు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు

## గొర్రెల,మేకల నట్టల నివారణ
## కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి
### - జాయింట్ డైరెక్టర్ రమేష్



నార్కట్ పల్లి, డిసెంబర్ 22 ( క్విక్ టుడే న్యూస్):

మండల కేంద్రంలో గొర్రెలకు మరియు మేకల నట్టల నివారణ కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ జీవి రమేష్, మరియు నార్కట్ పల్లి గ్రామ సర్పంచ్ జేరిపోతుల భరత్ గౌడ్ ఈ కార్యక్రమాని ప్రారంభించారు. ఈ కార్యక్రమము ఈనెల 22వ తారీకు నుండి 31 తారీకు వరకు మండలంలోని వివిధ గ్రామాలలో గొర్రెల కాపరులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.గొర్రెలు,మేకలకు, నట్టల నివారణ మందులు త్రాపడం వలన గొర్రెలు, మేకలు,బలిష్టంగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి ఆంబోతు రవి నాయక్, అమ్మనబోల్ పశువైద్యాధికారి భార్గవ సంతోష్ ,ఎండీ రియాజ్ ఎల్ఎస్ఏ రియాజ్ ఆఫీస్ సభార్డినేట్ గోపాల మిత్ర భాస్కర్ మరియు గొర్రెల పెంపకం దారులు పాల్గొన్నారు.

## సెయింట్ మేరీస్‌లో
# ఘనంగా గణిత దినోత్సవం







జనగామ, డిసెంబర్ 22, (క్విక్ టుడే న్యూస్




జనగామ జిల్లా కేంద్రంలోని హైదరాబాద్ రోడ్ నందు గల సెయింట్ మేరీస్ పాఠశాలలో భారతదేశ కీర్తిని ప్రపంచ గణిత శిఖరాలపై ఎగురవేసిన మహా గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని గణిత ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శ్రీనివాస రామానుజన్ చిత్ర పటానికి పూలమాల వేసి ప్రిన్సిపాల్ జైమోన్ థామస్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన గణిత కృత్యాలు , డ్రామాలు , శ్రీనివాసా రామానుజన్ జీవిత చరిత్ర పై వేసిన స్కిట్, గణిత పాటలు , గణిత క్విజ్, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యంతం అలరించాయి. కార్యక్రమంలో పాఠశాల పి. ఆర్. ఓ. రంగరాజు ప్రసాద్, జైపాల్ రెడ్డి, రాజిరెడ్డి, క్రాంతి, ప్రమీల, సంపత్, నర్మద, శైలజ, రమేష్ రెడ్డి, హరిత, వాణిశ్రీ, మాధవి, కమల, తస్లీమా, రేణుక పాల్గొన్నారు.

## శ్రీ రాగాలో జాతీయ
# "గణిత శాస్త్ర"దినోత్సవ వేడుకలు

### విద్యార్థుల్లో దాగివున్న టాలెంట్స్ ను వెలికితీయుటయే మా లక్ష్యం.
### దేశ విదేశాల్లో అత్యున్నత స్థాయి ఉద్యోగాల్లో రాణిస్తున్న శ్రీ రాగా విద్యార్థులు.
### కరెస్పాండెంట్, డైరెక్టర్ మల్లవరపు వరప్రసాద్ కవిత.




పినపాక ఆర్ సీ,కొత్తగూడెం డిసెంబర్ 22, క్విక్ టు డే న్యూస్.






కొత్తగూడెం ప్రాంతానికి చెందిన శ్రీరాగా స్కూల్‌లో జాతీయ మ్యాతమాటిక్స్ డేను సోమ వారం ఘనంగానిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన కరెస్పాండెంట్ మల్లారపు.వర ప్రసాద్ ప్రథమంగా గణిత శాస్త్ర పితామహుడు శ్రీ శ్రీనివాస రామానుజం చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు గణిత ప్రాధాన్యతను తెలియజేసే మోడల్స్, చార్ట్‌లు ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు.ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ మల్లారపు.వర ప్రసాద్ మాట్లాడుతూడిసెంబర్ 22 న శ్రీ శ్రీనివాస రామానుజం, ప్రపంచ గణిత శాస్త్రవేత్త మేధావుల్లో ఒకరని తెలిపారు. అదే విధంగా భారత దేశాన్ని గణితం ద్వారా ప్రపంచం లోనే అత్యున్నతం గా నిలిపారని గుర్తు చేశారు. గణితం అనేది జీవితంలో కీలక పాత్ర పోషిస్తుందని, విద్యార్థులు గణితంపై ఆసక్తి పెంచుకోవాలని కోరారు. విద్యార్థుల మేధస్సు కు పదును పెట్టే ఎన్నో వినూత్న కార్య క్రమాలను స్కూల్ లో నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం శ్రీ రాగా స్కూల్ డైరెక్టర్ మల్లారపు.కవిత మాట్లాడుతూ శ్రీ రామానుజం గణిత శాస్త్ర పితామహుడు అంటూ వారు గణితం లో ఎన్నెన్నో అద్భుతాలు సృష్టించారని, విద్యార్థులందరూ గణితంలో ఆసక్తి పెంచుకోవాలంటే వారి జీవిత చరిత్ర ను చదవాలని పేర్కొన్నారు. అనంతరం యాజమాన్యం మ్యాథ్స్ ఉపాధ్యాయులను శాలువా లతో సన్మానించి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమానికి జడ్జెస్ గా సర్వేశ్వర రావు మరియు రాంబాబు లు వ్యవహరించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన మ్యాథ్స్ ఎగ్జిబిట్స్ లో బెస్ట్ ఎగ్జిబిట్స్ కు మేనేజ్మెంట్ చేతుల మీదుగా సర్టిఫికెట్స్ మరియు గోల్డ్ మెడల్స్ అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సర్వేశ్వర రావు,రాంబాబు,మ్యాథ్స్ ఉపాధ్యాయులు భువన , కవిత , శ్రావణి,శోభా రాణి,రమేష్,మోహిత,సుష్మా,సుమా,అనూషా, అన్నపూర్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై దృష్టి పెట్టండి

### ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి
### రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 22, (క్విక్ టుడే న్యూస్) :

ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యమిస్తూ సత్వరమే పరిష్కరించాలని రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి( రెవెన్యూ) అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమవేశ మందిరంలో నిర్వహించినప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి ఫిర్యాదులను జిల్లా అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి, ( రెవెన్యూ) డీఆర్ఓ సంగీతతో కలిసి స్వీకరించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో శాఖల వారీగా స్వీకరించిన ఫిర్యాదులను సంబంధిత జిల్లా అధికారులు సత్వరపరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం (29) ఫిర్యాదులు వచ్చాయని, వాటిని వెంటనే పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. రెవెన్యూ శాఖ%-% 06, ఇతర శాఖలకు %-% 23, మొత్తం 29 దరఖాస్తులు అందాయి. ఈ కార్యక్రమంలో



జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లాఅధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దార్లు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 11వ వార్డు సభ్యునిగా
# కమ్మగాని శ్రీకాంత్ గౌడ్ ప్రమాణ స్వీకారం

పాలకుర్తి డిసెంబర్ 22(క్విక్ టుడే న్యూస్):



పాలకుర్తి మేజర్ గ్రామపంచాయతీ 11వ వార్డు సభ్యునిగా భారతీయ జనతా పార్టీ బలపరిచిన కమ్మగాని శ్రీకాంత్ గౌడ్ ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తనపై అపారమైన నమ్మకం ఉంచి, అమూల్యమైన ఓటుతో తన విజయానికి తోడ్పాటు అందించిన 11వ వార్డు గౌరవనీయ ఓటర్ మహాశయులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఎన్నికల ప్రస్థానమంతా తనతో బలంగా నిలబడి, నిస్వార్థంగా సహకరించిన శ్రేయోభిలాషులు, మిత్రులు, పార్టీ కార్యకర్తలకు శతకోటి వందనాలు తెలియజేశారు. ప్రజలు తనపై చూపిన విశ్వాసాన్ని గొప్ప గౌరవంగా భావిస్తూ, అదే సమయంలో మరింత బాధ్యతతో ప్రజాసేవ చేయాల్సిన ప్రేరణగా స్వీకరిస్తున్నానని పేర్కొన్నారు.ఈ విజయం తన ఒంటరి కృషి ఫలితం కాదని, ప్రజల ప్రేమ, నమ్మకం, ఆశయాల ప్రతిఫలమని వినమ్రంగా తెలిపారు. ప్రజలు తనకు అప్పగించిన బాధ్యతను పూర్తిస్థాయిలో నెరవేర్చేందుకు మాటలకే పరిమితం కాకుండా చేతలలో చూపించే ప్రజాసేవతో ముందుకు సాగుతానని స్పష్టం చేశారు.వార్డు అభివృద్ధి, మౌలిక సదుపాయాల మెరుగుదల, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ, ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా నిలిచి నిత్యం ప్రజల మధ్య ఉండి సేవ చేస్తానని హామీ ఇచ్చారు."ప్రజల నమ్మకమే నా బలం, ప్రజల సేవే నా లక్ష్యం" అని పేర్కొంటూ, ప్రజల విశ్వాసానికి ఎప్పటికీ విలువనిచ్చే విధంగా నడుచుకుంటానని తెలియజేశారు. ఈ సందర్భంగా అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# ఆదర్శ హైస్కూల్‌లో ఘనంగా మ్యాథమాటిక్స్ డే

జనగామ, డిసెంబర్ 22, (క్విక్ టుడే న్యూస్

జనగామ ఆదర్శ ఇంగ్లిష్ మీడియం హైస్కూల్‌లో నేషనల్ మ్యాథమాటిక్స్ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులు గణిత శాస్త్ర సూత్రాలను, చార్టులను చక్కగా ప్రదర్శించారు, గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ గురించి విద్యార్థులు ఉపన్యాసాలు ఇచ్చినారు. పాఠశాల ప్రిన్సిపాల్ పిన్నింటి స్వాతి ఉపేందర్ రెడ్డి, కరెస్పాండెంట్ పిన్నింటి ఉపేందర్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాటలాడుతూ.. జీవితంలో గణితం ప్రధాన పాత్ర పోషిస్తుందని, గణితం నేర్చుకోవడం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు. మెదడు చురుకుగా ఉండాలంటే నిత్యం గణిత సాధన చేయాలని విద్యార్థులకు సూచించారు. రామానుజన్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు ఎన్నో విషయాలు నేర్చుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం బాల బాలికలు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



